విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 31 ఆగస్టు, 2024. 4 పేజీలు



గ్రామ,వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శుల బదిలీల ప్రక్రియ పారదర్శకం:ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బదిలీలు నిర్వహణ జరిగింది. దివ్యాంగులు, మ్యూచువల్, స్పౌజ్,మెంటల్లీ రిటార్డెడ్ పిల్లలను కలిగి ఉన్న ఉద్యోగులు, వ్యాధు లకు వైద్య కారణాలు ఒంటరి మహిళలు,వితంతు ఉద్యోగులు ఇతరులు కింద మాత్రమే బదిలీలకు అప్లైచేసుకున్న165 మంది గ్రామ/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులకు బదిలీల ప్రక్రియ నిర్వహణ ముందుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఖాళీలను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేసి ర్యాంక్ ప్రకారం నిబంధనలు అనుసరించి బదిలీ ప్రక్రియ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నియమ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పారదర్శ కతతో, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని ర్యాంక్ ఆధారంగా, నేటివిటీ పరిశీలించి మహిళా పోలీసులు కోరుకున్న సచివాలయానికే ఖాళీల ఆధారంగా స్థాన చలనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సౌజన్య సూపరింటెండెంట్, ఇతర అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ: కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా పెన్షన్లను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్1వతేదీన ఆదివారం కావడం,ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, గ్రామాల్లో లేకపోవడంవల్ల సామాజిక పింఛన్లు ఆగస్టు 31వ తేదీన అందకపోతే సెప్టెంబర్ 2వతేదీన అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లాలో 3 లక్షల 10 వేల 700 మందికి 131కోట్ల 41 లక్షల75 వేల 500 రూపాయలు పెన్షన్ అందజేయనున్నామని కలెక్టర్ తెలిపారు. 99 శాతం మందికి శనివారమే అందజేయడం జరుగుతుందన్నారు. అధికారులు ఉదయం 6 గంటలకే పింఛనర్ల ఇళ్ళ వద్దకే వెళ్లి పెన్షన్లు ఇస్తారని,అందువల్ల పింఛనర్లు తమ ఇళ్ళ వద్ద అందుబాటులో ఉండాలన్నారు. శనివారం తీసుకోకుండా ఎవరైనా మిగిలిపోతే వారికి 2వ తేదీ సోమవారం అందజేస్తారని కలెక్టర్ తెలిపారు.పింఛన్ల పంపిణీకి సంబంధించిన అధికారులందరికి ఈమేరకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

జిల్లాలో ఆరు నగరవనాల అభివృద్ధికి ప్రణాళికలు: మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు : రానున్న ఐదేళ్లలో జిల్లాలోని 6 నగర వనాలనుఅభివృద్ధి చేసేందుకుప్రణాళికలురూపొందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరులోని నగరవనంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో అటవీశాఖ ఆధ్వర్యంలోవనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రిడాక్టర్పొంగూరునారాయణ హాజరుకాగా, జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్యేలు కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకర్ల సురేష్, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ పాల్గొన్నారు. వన మహోత్సవంలో భాగంగా నగరవనంలో మంత్రి, ఎమ్మెల్యేలు, అధికారులు మొక్కలు నాటారు. అనంతరం నగరవనం ఆర్ట్ గ్యాలరిని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి తిలకించారు. నగరవనం తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలించారు. నగర వనానికి విచ్చేసిన పిల్లలతో, విద్యార్థులతో మంత్రి నారాయణ కాసేపు సరదాగా గడిపారు. పిల్లలతో కలిసి మంత్రి ఆటలాడారు, కలిసిభోజనం చేశారు. మంత్రి తమతో సరదాగా ఉండడంతో మంత్రి నారాయణతో కలిసి సెల్ఫీలు దిగేందుకు పిల్లలు, పెద్దలు పోటీ పడ్డారు. విద్యార్థుల కోరిక మేరకు మంత్రి నారాయణ వారందరికి ఇచ్చిన ట్రోఫీలపై ఆటోగ్రాఫ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రినారాయణ మాట్లాడుతూ 2014–2019 సమయంలో నగరవనాన్ని తెలుగుదేశం ప్రభుత్వంలోనే ప్రారంభించామన్నారు. మనిషి బతకాలంటే నీరు, చెట్లు ఎంతో అవసరమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో చెట్లపాత్ర చాలా ఉందన్నారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండియాలో 21.7 శాతం,ఆంధ్రలో 23 శాతం, నెల్లూరులో 21.35 శాతం గ్రీనరీ ఉందన్నారు. రాష్ట్ర సరాసరితో పోల్చితే నెల్లూరు లోగ్రీనరీ తక్కువ వుందన్నారు. నెల్లూరు జిల్లాలో గ్రీనరీని పెంచుకునేందుకు విరివిగా మొక్కలు నాటేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతిఒక్కరుమూడు మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. దాని ద్వారా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. నెల్లూరుజిల్లాలో ఉన్న ఆరు నగరవనాల డెవలప్‌మెంట్‌కు కలెక్టర్‌తో రివ్యూ చేపట్టనున్నట్లు తెలిపారు. అమరావతి రాజధానిలో ఆరు పబ్లిక్ పార్కులు ఉన్నాయని, వాటి డెవలప్‌మెంట్‌కు కూడా వేగవంతంగా పనులు చేపడుతున్నామని చెప్పారు. రాజధాని సమీపంలోని శాఖమూరు పార్కును తాను సందర్శించానని, ఈ పార్కును ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబోతున్నట్లు చెప్పారు. నెల్లూరు నగర వనాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్‌గా ఉండేలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తామని మంత్రి నారాయణ తెలియజేశారు.నెల్లూరురూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో వనమహోత్సవం అట్టహాసంగా జరిగిందన్నారు. నగరవనం 330 ఎకరాల్లో గత టిడిపి ప్రభుత్వంలో మంత్రి నారాయణఆదేశాలతోఏర్పాటు చేశామని చెప్పారు.2019 అనంతరం గత ప్రభుత్వంలో నగరవనం నిర్లక్ష్యానికి గురైందని చెప్పారు. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా నారాయణ మంత్రిగా వంద శాతం పనులు పూర్తి అయ్యి అందుబాటులోకి వచ్చిందని . ఓపెన్ ఎయిర్ థియేటర్, వాటర్ ఫాల్ పనులు మాత్రమే మిగిలివున్నాయని, మిగిలిన అన్ని తెలిపారు. వ్యూ పాయింట్లు, వాకింగ్‌ట్రాక్, ఆటవస్తువులు సకల సదుపాయాలతో ఆహ్లాదకరంగా ఈ నగరవనాన్ని తీర్చి దిద్దినట్లుచెప్పారు. ప్రజలందరూ కూడా ఈపార్కును పిల్లలతో సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మరో వారం రోజుల్లో మంత్రి నారాయణ చేతుల మీదుగా నగరవనం ప్రారంభోత్సవానికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో మంత్రిగా నారాయణ పార్కులను ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కాలుష్యం వలన ప్రపంచం నాశనం అవుతుందని, చెట్లు నరికివేత వినాసానానికి మానవాళి కారణమన్నారు. ప్రజలు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన మీద ఉందని తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గానికి మంజూరైన నగరవనాన్ని కాకుటూరులో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. 600ఎకరాల భూమి గుర్తించగా 100 ఎకరాల్లో పార్కు అభివృద్ధికి ప్రతిపాదనలుసిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.లేఅవుట్ల పేరుతో చెట్లువిచ్చలవిడిగానరికేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేఅవుట్లు వేస్తే పది పర్సెంట్ చెట్లునాటేనిబంధనతీసుకురావాలని సోమిరెడ్డి కోరారు. మానవాళి భవిష్యత్ కోసం మొక్కలు విరివిగా నాటాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని పిలుపునిచ్చారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రోజువారీ పనుల నుంచి కాస్తసేద తీరాలంటే ఇటువంటి నగరవనాలు ఎంతో అవసరమన్నారు. జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరూ వీటిని సందర్శించేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పేరు మీద తమ పాఠశాల, ఇల్లు, పరిసరప్రాంతాల్లో మొక్కలు నాటాలని పిలుపు నిచ్చారు. తొలుత వృక్షాల ఆవశ్యకతను తెలియజేస్తూ కళాకారులు ఆలపించిన గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి.తొలుత విద్యార్థుల చేత వనమహోత్సవ ప్రతిజ్ఞను చేయించారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎస్పీ కృష్ణకాంత్, డిఎఫ్‌వో చంద్రశేఖర్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, మెప్మా పిడి రవీంద్ర, దొంతాలి గ్రామ సర్పంచ్ రత్నమ్మ, నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ విజయ కుమార్, ఎంపీటీసీ అరుణమ్మ, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు : ప్రతి గ్రామానికి ఉచిత ఆరోగ్య సేవలు అందించాలన్న లక్ష్యం సాధనకై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషిచేస్తున్నారన్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం చల్లాయపాలెం గ్రామంలో కొత్తగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లీనిక్ ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక వైద్యం మరియు ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ విలేజ్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చల్లాయపాలెం విలేజ్ హెల్త్ క్లీనిక్‌లో ఒక హెల్త్ ప్రొవైడర్, ఇద్దరు ఏఎన్ఎంలతో పాటు హెల్త్ అసిస్టెంట్ఒకరు ముగ్గురు ఆశా వర్కర్లు అందుబాటులో వుంటారన్నారు.నెలలో రెండు సార్లు సీనియర్ డాక్టర్ల బృందం 104 మొబైల్ మెడికల్ సర్వీస్ ద్వారా వైద్య సేవలు అందిస్తారన్నారు. అవుట్పేషంట్లకు నిత్యం వైద్య సేవలు అందుబాటులో వుంటాయన్నారు. చల్లాయపాలెం విలేజ్ హెల్త్ క్లీనిక్ లో 14 రకాల హెల్త్ చెకప్స్ చేసేందుకు వీలుగా ల్యాబరేటరి సౌకర్యంతో పాటు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి 105 రకాల మందులు అందుబాటులో వుంటాయన్నారు.

2లో

పీఎం సూర్యఘర్ సోలార్ పథకం విద్యుత్ ప్రమాదాలపై అవగాహన



విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: విద్యుత్ భవన్ లో విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా వినియోగదారులు,రైతులు సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ వినియోగదారులు, రైతులు పాటించవలసిన కొన్ని సూచనలు తెలుపుట జరిగింది. వినియోగదారులు వారి ఆవరణలోని అంతర్గత వైరింగ్ కు ఉపయోగించే విద్యుత్ వైర్లు,స్విచ్ లు,హోల్డర్లు మరియు ఇతర పరికరాలను నాణ్యత కలిగిన వాటిని ఉపయోగించడం ద్వార విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చు.వినియోగదారులు ఇంటిలోని స్విచ్ బోర్డులను భద్రతా ప్రమాణాలు పాటిస్తూ తగినంత ఎత్తులో అమర్చుకొనవలెను. విద్యుత్ సర్వీసు కొరకు వినియోగించే సర్వీసు వైరు నాణ్యమైన లోడుకు అనుగుణంగా తగు కెపాసిటీ వాడినట్లయితే విద్యుత్ సరఫరాలో అంతరాయలను, వోల్టేజ్ హెచ్చుతగ్గులనునివారించవచ్చు.వర్షం పడుతున్నప్పుడు విద్యుత్ స్తంభాలు,స్టే వైర్లను ముట్టుకొనరాదు. తడి చేతులతో, తడి కాళ్ళతో ఉన్నప్పుడు స్విచ్ లను వేయరాదు. ఇల్లు యితర నిర్మాణాలు జరుగుచున్నపుడు దగ్గరలో విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు ఉన్నచో సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియచేసి విద్యుత్ సంస్థ ప్రామాణిక నిబంధనల ప్రకారం తగిన దూరం పాటించి నిర్మాణలను చెప్పట్టవలెను.తడి చేతులతో, తడి కాళ్ళతోఉన్నప్పుడు స్విచ్ లనువేయరాదు విద్యుత్ కి సంబంధించిన సమస్యల పరిష్కారముకొరకు సంబంధిత విద్యుత్శాఖ సిబ్బందిని మాత్రమే సంప్రదించవలెను. ఇతర ప్రయివేటు వ్యక్తులను సంప్రదించరాదు. ఇల్లు డాబా పైన బట్టలు అరవేయునప్పుడు ఇళ్ల నిర్మాణం జరుగుచున్నప్పుడు ఇళ్లపైన సమీపాన విద్యుత్తు లైన్లు ఉన్నచో విద్యుత్తు నిబంధనల ప్రకారం తగినంత దూరం పాటించవలెను కొబ్బరి, పామాయిల్ మొదలగు తోటలలో కొమ్మలుతొలగించేటప్పుడు విద్యుత్శాఖ సిబ్బందికి లేదా 1912 టోల్ ఫ్రీ నెంబరుకి ముందుగా తెలియచేసినచో సంబంధిత

2

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర -కావలి: శుక్రవారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో వై.రాజేష్ కుమార్ రెడ్డి - గీత దంపతుల కుమార్తె చిన్నారి వై.పూజ్యశ్రీ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కసుమూరు దుర్గా ఆవరణలో యాచకులకు ,పేదలకు అన్నదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతలు వై.రాజేష్ కుమార్ రెడ్డి - గీత దంపతులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.అలాగే ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారి పూజ్య శ్రీరెడ్డి కి సంయుక్త సేవా సంస్థ ద్వారా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నామనని,ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, చిన్నారికి ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

ఉచిత వైద్య సేవలు ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) గర్భిణిలకు, బాలింతలకు నిరంతర వైద్య సేవలు అందివ్వడం జరుగుతుందని చంటి బిడ్డలకు వాక్సినేషన్ తో పాటుషుగర్, బిపి,థైరాయిడ్, టిబి తదితర దీర్ఘకాలిక వ్యాధులున్న పేషంట్లకు అన్ని రకాల మందులు ఉచితంగా ఇస్తారన్నారు. చల్లాయపాలెం వాసులు ఈ విలేజ్ క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికలలో చేసిన ప్రతి హామీ దశల వారీగా అమలు చేసేదిశగా కృషి చేస్తానన్నారు. ప్రజాసేవ చేయాలన్న ఏకైక ఆశయంతో రాజకీయాలలోనికి వచ్చానని గ్రామాభివృద్ధికి సంబంధించి మీకు ఏ అవసరం వచ్చినా నేనుమీకు అండగా వుంటానన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు సెప్టెంబర్ 4వ తేది నుంచి కోవూరు నియోజకవర్గం వ్యాప్తంగా 35 ఏళ్ళు పైబడ్డ మహిళలకు ఉచిత క్యాన్సర్ పరిక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ పరిక్షల ద్వారా ప్రాథమిక దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తించవచ్చన్నారు. నెల రోజుల పాటు నిర్వహించే మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిలా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, డా హమీద్ బాబు, డా వినయ్ కుమార్, డా ప్రత్యూష చల్లాయపాలెం సర్పంచ్ రజనీకాంత్ లతో పాటు బుచ్చిరెడ్డి పాళెం అర్బన్ రూరల్ టిడిపి మండల అధ్యక్షులు ఎం వి శేషయ్య, బత్తుల హరికృష్ణ, పాల్గొన్నారు.

ముసురుతో రైతుల దిగాలు

విశాలాంధ్ర-విడవలూరు: అల్పపీడన ద్రోనీతో గత మూడు రోజుల నుండి ముసురు పట్టడంతో ఫిల్టర్ పాయింట్ల కింద వేసిన రెండో పంట రైతులు దిగాలు చెందుతున్నారు. 1638,733 రకం వరి పంట మే నెల మొదటి వారంలో నార్లు పోశామని సెప్టెంబర్ మొదటి వారంలో ఐదు ఆరు తేదీల్లో వరి కోతలకు వస్తాయని తీరా కోతలు పోయే సమయంలో సమయానికి వర్షం వస్తే రైతులు నష్టపోతారని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఫోర్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-విడవలూరు: మండల పరిధిలోని ముదివర్తి గ్రామానికి చెందిన నన్ను దినేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలుసుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి అతని యోగక్షేమాలను మండల నాయకులు అలిగి తెలుసుకున్నారు అతనికి ఆర్థిక సహాయాన్ని విడవలూరు మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జయప్రదం చేయండి:జనసేన

విశాలాంధ్ర -కావలి: రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను కావలి పట్టణంలో మూడురోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుతున్నామని ఈ వేడుకలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీర మహిళలు , పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య,పట్టణ అధ్యక్షుడు,కావలి ఏరియా వైద్యశాల కమిటీ డైరెక్టర్ పొబ్బాసాయి విఠల్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆలా శ్రీనాథ్, వీర మహిళ లక్ష్మి కవిత పిలుపునిచ్చారు. శుక్రవారం కావలి పట్టణంలోనే జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయన పుట్టిన రోజు వేడుకలు 31,1,2 తేదిలలో కావలిలో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 31 వ తేదీ శనివారం పట్టణంలోని 40 వార్డుల్లో పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, జిల్లా కార్యదర్శి సమ్మును వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయా వార్డు అధ్యక్షులు సమక్షంలో పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం అని తెలిపారు. 1 వ తేది ఆదివారం వీర మహిళ లక్ష్మి కవిత ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ నందు శానిటేషన్ లో పనిచేస్తున్న మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 2 వ తేది సోమవారం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఒక పండుగ వాతావరణంలో కావలి బ్రిడ్జి సెంటర్ నందు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా బ్లడ్ క్యాంపు, కేక్ కటింగ్,అన్నదాన కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొంటారని అలానే జిల్లా నుంచి జనసేన పార్టీ నాయకులు కూడా పాల్గొంటారని తెలిపారు. అదే రోజు కావలి పట్టణంలోని అన్నా క్యాంటీన్ నందు కూడా జనసేన, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో టిఫిన్, రెండు పూటల భోజన కార్యక్రమం చేపట్టామని పై కార్యక్రమాలన్ని పవన్ కళ్యాణ్ అభిమానులు,జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు రవికుమార్,నాగరాజు, శ్రావణ్, రాజేష్, క్రిష్ణయ్య, వెంకటేశ్వర్లు, పవన్,సమీ, రమణయ్య, శ్రీనివాసులు, భాస్కర్ రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటను పరిశీలించిన ఏపీడి

విశాలాంధ్ర-ఉదయగిరి: పట్టణ సమీపంలోని బీజంపల్లి రోడ్ లో గల ఇస్మాయిల్ అనే రైతు తోటను క్లస్టర్ ఏపిడి జి గాయత్రి దేవి శుక్రవారం శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో 200 ఎకరాల్లో పండ్ల తోటలో పెంచే లక్ష్యంతో సిబ్బంది కృషి చేయాలని ఆమె అన్నారు. పండ్ల తోటల పెంపకాలతో రైతులకు అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. అదేవిధంగా మండలంలో 75 ఎకరాలు లో రైతులు పండ్ల తోటలను పెంచుతున్నారని అన్నారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ శ్రీనివాసులు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారి పాలెం మండలం చిన్న అమ్మపాలెంలో చల్ల కొలుసు వారి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై చీరాల వెళుతున్న మార్గ మధ్యలో ముచ్చు శ్రీనివాసరావు కందుకూరు పట్టణంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో తెలుగుదేశం పార్టీ నాయకులతో ముచ్చటిస్తున్న చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య. తదితరులు వున్నారు.

పీఎం సూర్యఘర్ సోలార్ పథకం విద్యుత్ ప్రమాదాలపై అవగాహన

(మొదటి పేజీ తరువాయి) సిబ్బంది ద్వారా అవసరమగు లైన్ క్లియరెన్స్ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో పనిచేయవచ్చు. తొందరపడి ప్రమాదాలకు గురికావద్దు. వీధిదీపాలకు సంబంధించిన ఫేజ్ వైర్ల మరమ్మత్తులకు లైన్లు క్లియర్ తీసుకుంటే తప్పు పాడైన స్విచ్చు, బల్బులు మార్చుట మొదలగు వాటిని అనుమతించిన సిబ్బంది మాత్రమే చేయవలెను. మరి ఏ ఇతర వ్యక్తులు చేయరాదు. తోటలలో కానీ, పొలాలలో కానీ ఇతర ఏ ప్రదేశంలోనైనా విద్యుత్ ప్రసారం జరిగే తీగలు తెగి పడి ఉంటే వాటిని నేరుగా తాకరాదు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి లేదా 1912కి తెలియచేయవలెను. ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగినట్లు గమనించిన యెడల ఆ వ్యక్తిని గాని ,విద్యుత్ పరికరాన్ని గాని నేరుగా తాకరాదు, వెంటనే దగ్గరలోని విద్యుత్ అధికారికి గానిలేదాసిబ్బందికిగానితెలియపరచవలెనుపారిశ్రామిక,వాణిజ్య వినియోగదారులు విద్యుత్ పరికరాలను రిపేర్ చేయువారు విద్యుత్ భద్రతా నియమాలను పాటించవలెను. ఈనిబంధనలు ప్రతిఒక్కరు తప్పకపాటించవలెనని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరు తప్పక జాగ్రత్తలు పాటించవలెనని తెలిపారు. విద్యుత్ సిబ్బంది కూడా అన్ని జాగ్రత్తలు తీసుకుని పోల్స్ ఎక్కాలని ఎల్.సి.లు తీసుకునే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

నేడు పింఛన్లు వంద శాతం పూర్తి చేయండి: ఎంపీడీవో

విశాలాంధ్ర- మనుబోలు: రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాల మేరకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లు శనివారం నాడు వంద శాతం పూర్తిచేసేందుకు అధికారులు సచివాలయం కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు ప్రారంభించి లబ్ధిదారుల గృహాల్లోనే వారికి మంజూరైన నగదును అందజేయాలని ఆదేశించారు. ఎందుకంటే ఒకటో తారీకు ఆదివారం సెలవు కావున 31 వ తారీఖున పెన్షన్లు ఇంటిదగ్గర అందరూ ఉండి పెన్షన్లు తీసుకోవాల్సిందిగా పత్రిక ముఖంగా మనుబోలు మండలంలో ఉన్నటువంటి పెన్షన్లు లబ్ధిదారులందరికీ కూడా తెలియజేస్తున్నాము. ఎవరైనా దూరంగా ఉన్నటువంటి వ్యక్తులు ఈరోజు ఉదయాన్నే వచ్చి పెన్షన్ తీసుకోవాల్సిందిగా అందరికి కూడా తెలియజేస్తున్నాము. ఈ సదావకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

పేదప్రజల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్‌దారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సెప్టెంబర్ నెలలో ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాన్ని సెప్టెంబర్ 1 తారీఖున ఆదివారం వచ్చినందున ఆగస్టు 31 శనివారం ఇవ్వాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషించదగ్గ పరిణామమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల అవసరాలు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజాపరిపాలన కొనసాగిస్తుందని చెప్పడానికి పింఛన్ పంపిణీ చేయడానికి నిర్ణయం తీసుకోవడమే చక్కటి ఉదాహరణ అని మోషే మీడియాకు తెలియజేశారు.

పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి: యుటిఎఫ్

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ కొనసాగించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నిరసన తెలిపింది శుక్రవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకీకృత పెన్షన్ స్కీమ్ ను రద్దుచేసి పాత పెన్షన్ను పునరుద్ధరించాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. 2004 జనవరి నుండి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 2004 సెప్టెంబర్ 1 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగు లకు న్యూ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) అమలు చేస్తున్నాయి. పోరాటాల ద్వారా సాధించుకున్న పాత పెన్షన్ స్కీమ్ ఉ ద్యోగుల హక్కు అని బిక్షంకాదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సైతం ఖాతరు చేయకుండా సిపిఎస్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. పాత పెన్షన్ కావాలని గత 20 సం లుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేసిన ఫలితంగా కొన్ని రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారని తెలిపారు. పాత పింఛన్ పునరుద్ధరించాలని నినదిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తాలూకా కేంద్రాలలో యుటియఫ్ నిరసన వ్యక్తం చేస్తుందన్నారు. అనంతరం స్థానిక డిప్యూటీ తహశీల్దార్ జమీర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు ఎడం తిరుపతయ్య సుబ్బారెడ్డి ఫణి రాజ్ అక్బర్ జకీర్ యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు ఉద్యోగులు పాల్గొన్నారు.

సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గం భారత కమ్యూనిస్టు పార్టీ జనరల్ బాడీ సమావేశం స్థానిక కోటారెడ్డి భవన్లో ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ పార్టీ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని ప్రతి కార్యకర్త నడుం బిగించి కార్యక్రమం జయప్రదానికి కృషి చేయాలని అందుకు పార్టీ శాఖలు సమావేశం నిర్వహించి కార్యకర్తలను ఉత్సాహపరచాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రజాసంఘాలు సమావేశం నిర్వహించి పార్టీనీ నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన అన్నారు. సెప్టెంబర్ 1 తేదీ నుండి 6 తేదీలోపు సమస్యల పైన నిరసన కార్యక్రమం చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ సహకార దర్శి పి మాలకొండయ్య, నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, ఎస్కే హుస్సేన్, కొండయ్య, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, బాల బ్రహ్మాచారి, నరసయ్య, మాధవ, జె .రమణయ్య, యు మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-ఉదయగిరి: ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఉదయగిరి ఆర్టీసీ డిపో ఎదుట ఏపీ ఎస్ఆర్టీసీ డిపో ఎదుట ఎన్ ఎం యు నాయకులు కార్య కర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల డే అవుట్, నైట్ అవుట్ డ్యూటీ అలవెన్స్ లను వెంటనే చెల్లించాలని తమ సమస్యలను పరిష్కారం చేయాలని ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి రవి ఎన్ఎంయు నాయకులు వెంకటేశ్వర్లు ఎన్ఎంయు సెక్రెటరీ కాశి ఆర్టిసి రెండు యూనియన్ల నాయకులు కార్మికులు పాల్గొన్నారు

ఘనంగా డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేరుమీద శ్రీరాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు సలిపి జన్మదిన వేడుకలు ప్రారంభించిన జనసేన పార్టీ నెల్లూరు జిల్లా నాయకులు, జనసేన జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో పార్టీ నాయకులు వీర మహిళలు సమిష్టిగా నాలుగు రోజులు ఒక పండుగ వాతావరణంతో పవన్ కళ్యాణ్ ఆశయాలకు జనసేన పార్టీకి సిద్ధాంతాలు తెలియజేసే విధంగా జన్మదిన వేడుకలు చేయాలని నిర్ణయంతో ఈ రోజు మొదటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి గుడి వద్ద 101 టెంకాయలు కొట్టిపవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆశలు నెరవేరాలని కోరుకుంటూ ప్రార్థనలతో జన్మదిన వేడుకలు ప్రారంభించడం జరిగింది. ఈ నాలుగు రోజులు పార్టీ కార్యాలయం, గోమతి నగర్ కేంద్రాలయంగా అనేక సేవా కార్యక్రమాలను మొక్కలు నాటే కార్యక్రమాలను, ఆర్గాన్,బ్లడ్ డొనేషన్ జరిపి చివరి రోజున సెప్టెంబర్ 2న నర్తకి సెంటర్లో ఎద్దపండుగను తలపించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో జరగబోవు జన్మదిన వేడుకలను జయప్రదం చేయ వలసిందిగా పిలుపు నిచ్చారు.

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణంపై విజిలెన్స్ విచారణ

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలంలోని పలు గ్రామాల్లో గత వైసిపి హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలపై శుక్రవారం విజిలెన్స్ విచారణ చేపట్టారు. ఈ విచారణలో విజిలెన్స్ హౌసింగ్ డీఈ కే మహిత, ఏఈ అవినాష్ రెడ్డిలు మండలంలోని మనుబోలు,బండేపల్లి, జట్ల కొండూరు, బద్వేలు, కట్టువపల్లి గ్రామాలలో జగనన్న కాలనీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజిలెన్స్ డివై, విజిలెన్స్ డిఎస్పీ ఆదేశాల మేరకు మనుబోలు మండలంలో పలు కాలనీలలో అవకతవకల గురించి విచారణ చేపట్టి నివేదికనుపై అధికారులకు అంద జేస్తామన్నారు. ఈ విచారణలో ముఖ్యంగా ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి వివిధ దశల్లో చెల్లించాల్సిన పైకమును సరిగ్గా చెల్లించారా? లేదా?, నిర్మాణం సరైన దశలో చేయకపోయినా ముందస్తుగా చెల్లించారా అన్న విషయాలను ఆరా తీశారు. పొదుపు లక్ష్మి కార్యాలయంలో లబ్ధిదారులకు చెల్లిస్తున్న 35 వేల రూపాయలను ఎవరెవరికి చెల్లించారో అన్న విషయంపై రికార్డులు పరిశీలించారు. వారి వెంట స్థానిక హౌసింగ్ ఏఈ రవికుమార్, సిబ్బంది ఉన్నారు.

పచ్చదనం పై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ ఆదేశాల మేరకు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని ఉలవపాడు ఎస్ఐ అంకమ్మ నేతృత్వంలో నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎండిపోయిన చెట్లను తొలిగించి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఉలవపాడు ఎస్సై అంకమ్మ మాట్లాడుతూ మనం విధులు నిర్వహించే దేవాలయం లాంటి పోలీస్ స్టేషన్ పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఎన్నో ఇబ్బందులతో తమ గోడు మనకు వినిపించుకొని మన మీద వారికి న్యాయం చేస్తామని ఉద్దేశంతో వచ్చేవారికి ఆరోగ్యపూరితమైన వాతావరణంతో పాటు ఫ్రెండ్లీ పోలీసులను పరిచయం చేస్తూ మనుషుల్లోనే కాదు వాతావరణంలో కూడా మంచి పాజిటివ్ కలిగే వాతావరణం కల్పించేలా అందరూ చర్యలు చేపట్టాలని మండలంలో పర్యావరణ పరిరక్షణ పోలీస్ స్టేషన్ నుంచే ప్రారంభించి మండలంలో అందరూ పాటించేలా ఒక సందేశం ఇచ్చామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసి డిపోలో ఎన్ఎంయు గేట్ మీటింగ్‌లో ఎవిఆర్

విశాలాంధ్ర- రాపూరు : ఆర్టీసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాపూరు డిపోలో ఎన్ఎం యు డిపో సెక్రటరీ ఎ. వి.రమణయ్య ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంను ఉద్దేశించి సెక్రటరీ ఎం వి రమణయ్య మాట్లాడుతూ నైట్ అవుట్ అలవెన్స్ లు వెంటనే జీతంలో కలిపి అరియర్స్ ఇవ్వాలని రిటైర్ కాబడిన ఉద్యోగులకు వారికి రావలసిన సెటిల్ మెంట్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేసారు. గ్యారేజి సెక్రటరీ కె. సుధాకర్ మాట్లా డు తూ తే.ఏ ఏ ఎస్ ఇంక్రిమెంట్ లు మరియు అరియర్స్ వెంటనే ఇ వ్వాలని సిక్ శాలరీ ఇవ్వాలని డి మాండ్ చేసారు. అకౌంటెంట్ భాస్క ర్ మాట్లాడుతు పీటీడీ ఉద్యోగు లకు రావలసిన ఎన్ క్యాష్ మెంట్ రావలసిన బకాయిలు మొత్తం వెం టనే చెల్లించాలని కోరినారు. ఈ మీటింగ్ కు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కృష్ణపట్నం పోర్ట్ కంటైనర్ టెర్మినల్ కొనసాగింపుకై ఉద్యమిద్దాం:సిఐటియు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అదానీ కృష్ణపట్నం పోర్టు నందు కంటైనర్ టెర్మినల్ వెంటనే పునరుద్ధరించి పదివేల మంది ఉద్యోగుల ఉపాధిని కాపాడాలని, నెల్లూరు జిల్లా అభివృద్ధికి తోడ్పడేలా చూడాలని, నిబంధనలను అతిక్రమించి కార్యకలాపాల నిర్వహిస్తున్న అదాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నదని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంనందు శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో సిఐటియు నెల్లూరు జిల్లా అధ్యక్షులు టీవీవి ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు అన్నారు. కృష్ణపట్నం పోర్ట్ అదాని చేజిక్కించుకున్న తర్వాత తమ యాజమాన్యంలోని ఇతర పోర్టులలో వ్యాపార లావాదేవీల కోసం నెల్లూరు జిల్లా ప్రయోజనాలను తాకట్టు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం కృష్ణపట్నం పోర్టులో కంటైనర్లను లోడింగ్ అన్లోడింగ్ చేసే క్రేన్లలో మార్పులు చేసి ఐరన్ఓర్ని, కోల్ని లోడింగ్, అన్లోడింగ్ చేసుకునే క్రేన్ బిగించడం కృష్ణపట్నం పోర్ట్ లో కంటైనర్ల కార్యకలాపాలు ఉండవు అనేదానికి సంకేతం అని తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అసెంబ్లీలో ఈ విషయంపై మాట్లాడిన ఆదాన్ని కష్ట పట్నం పోర్ట్ యాజమాన్యంలో ఎలాంటి మార్పు లేదని కంటైనర్ కార్యకలాపాలు జరగలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యమైన తెలుగుదేశం పార్టీ అదాని మెడలు వంచి నిబంధనల ప్రకారం కష్ట పట్నం పోర్ట్ లో కంటైనర్ కార్యకలాపాలు కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కానీ అదానీ యాజమాన్యం చట్టాలను తుంగలోకి తొక్కి అనుమతులు అన్నిటినీ పక్కన పారేసి కేవలం బొగ్గు బూడిద ఐరన్ ఓరు లాంటి వాటిని దిగుమతి ఎగుమతి చేస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తుందని చట్టాలను ఉల్లంఘించిన అదానీపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం పై ఉందని డిమాండ్ చేశారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్టెర్మినల్ను సాధించేంత వరకు జిల్లా అంతట పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

ఎండిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణంలోని డాక్టర్ వి. వై. కోటారెడ్డి ఆసుపత్రికి దగ్గరలో రోడ్డు ప్రక్కనే ఉన్న పూర్తిగా ఎండిపోయిన భారీ వృక్షం ఏ క్షణాన కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ చెట్టు వర్షాలకు తడిచి విరిగి పడినట్లయితే ప్రక్కనే ఉన్న విద్యుత్తు లైన్లు దెబ్బతినడంతో పాటు, రోడ్డుపై పయనించే పాదాచారులు, వాహన చోదకులకు కూడా పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ వృక్షం పూర్తిగా ఎండిపోయి కూలడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సబబు కాదని, ఇది ప్రజలపై పడినట్లయితే భారీ మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ చెట్టును పూర్తిస్థాయిలో తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి ఆలోచన గొప్పది

జాగర్లమూడి శ్రీనివాసరావు

విశాలాంధ్ర- కొండాపురం: మండలంలోని ఆదిమూర్తిపురం గ్రామంలో శుక్రవారం మండల టీడీపీ మాజీ యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు మీడియాతో మాట్లా డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కంటే ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వృద్ధాప్య పింఛన్ల విషయంలో గొప్పగా ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు .రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ అవ్వ తాతల ముఖాల్లో చిరునవ్వులు చూసేందుకే సెప్టెంబర్ ఒకటో తారీకు ఆదివారం వస్తుండడంతో ఆగస్టు 31 తారీకునే 4000 రూపాయలు పింఛన్ ఇచ్చేందుకు ఏర్పాటు చేశారని వివరించారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యేకాకర్ల సురేష్ ఆధ్వర్యంలో త్వరలో అభివృద్ధి లో ఉదయగిరి రూపు రేకలు మారబోతున్నాయి అని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా సెప్టెంబర్ రెండో తారీకు నుంచి మండలంలో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను ఈ సదస్సులలో అధికారుల ద్వారా సరి చేయించుకోవాలని కోరారు.

మర్రిపాడు పోలీస్ స్టేషన్‌లో శుభ్రత -పరిశుభ్రత

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉన్నతాధి కారుల ఆదేశాలతో ఎస్ఐ కె. శ్రీనివాసరావు శుభ్రత -పరిశు భ్రత కార్యక్రమం చేపట్టారు. ముందుగా స్టేషన్ సిబ్బందితో కలిసి స్టేషన్ ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకున్న టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : వినూత్న పరిష్కారాల ద్వారా వినియోగదారుల అనుభవాలను మెరుగుపరచడంతో పాటుగా కారు యాజమాన్య అనుభవాలను క్రమబద్ధీకరించాలనే తమ నిరంతర ప్రయత్నంలో భాగంగా టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం, టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90శాతం వరకు ఫైనాన్సింగ్ను అందించనున్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80శాతం నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తారు. టొయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ యొక్క సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ, "దేశవ్యాప్తంగా వాహన ఫైనాన్సింగ్ అవకాశాలను పెంపొందించడం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకోవటాన్ని మేము సంతోషిస్తున్నాము. ఈ భాగస్వామ్యం ద్వారా, టయోటా వాహనాన్ని గ్రామీణ మరియు సెమీ-అర్బన్ ప్రాంతాలలో ఎక్కువ మంది కస్టమర్లకు చేరువ చేయడం తమ లక్ష్యం" అని అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటిగా, టయోటా కిర్లోస్కర్ మోటర్‌తో భాగస్వామ్యం చేసుకోవడం ఆనందంగా ఉంది. మా డిజిటలైజ్డ్ లోన్ విధానాలు అత్యంత సులభంగా కొత్త టొయోటా వాహనాన్ని కొనుగోలు చేయాలనుకునే కస్టమర్లను అనుమతిస్తాయని తెలిపారు.

ఎస్సైని కలిసిన అక్కయ్యగారి ఏడుకొండలు

విశాలాంధ్ర- ముత్తుకూరు: ముత్తుకూరు ఎస్సైగా ఈనెల 29న బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ విశ్వనాథరెడ్డిని టిడిపి నాయకులు అక్కయ్య గారి ఏడుకొండలు, మసికార గ్రామాలకు కాపు నాయకులు శుక్రవారం కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కయ్య గారి ఏడుకొండలు మాట్లాడుతూ ముత్తుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కాకుండా కృష్ణపట్నం పోర్టు వివిధ పరిశ్రమల వివిధ పరిశ్రమల ఏర్పాటు కారణంగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని అందువల్ల దానిని పరిష్కరించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదలనగర్ కాపు వెంకటేశ్వర్లు, మధునగర్ కాపు శివరామయ్య, ఇతరులు సురేష్, సీయోను తదితరులు పాల్గొన్నారు.

వైసిపికి ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి బైబై

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : బల్లికళ్యాణ్ చక్రవర్తి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి ఎమ్మెల్సీ పదవికి రాజీనామ చేశారు. బల్లి కళ్యాణ్ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న కుటుంబం. తన తండ్రి 35 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో నాలుగు పర్యాయాలు నెల్లూరు జిల్లా, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా, చంద్రబాబు నాయుడు తొలి క్యాబినెట్లో రాష్ట్ర ప్రాథమిక విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి తరపున తిరుపతి ఎంపీగా నిలబడి గెలుపొందడం జరిగింది. తన తండ్రి మరణం తర్వాత 2021లో ఎమ్మెల్యే కోటాలో వైసీపీ పార్టీ తరపున 36 ఏళ్ల వయసులోఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఎమ్మెల్సీ అయిన తర్వాత నుంచి నిత్యం ప్రజల్లో ఉంటూ మండలాల్లో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని పనిచేస్తూ వచ్చారు. వైయస్ఆర్సీపీ పార్టీ తరఫున నెల్లూరు జిల్లా ప్లీనరీ ఇన్చార్జిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. నెల్లూరుజిల్లా, తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎంతో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. ఏపీ శాసనమండలిలో అసెంబ్లీ సమావేశాల్లో ప్యానల్ వైస్ చైర్మన్గా వ్యవహరించారు.

నేడు పింఛన్ల పంపిణీని వంద శాతం పూర్తి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను శనివారం నాడు వంద శాతం పూర్తి చేసేందుకు అధికారులు, సచివాలయం కార్యదర్శులు కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో నిర్దేశించిన సమయానికి సచివాలయం కార్యదర్శులు పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఉదయం 6.00గంటలకు ప్రారంభించి లబ్ధిదారుల గృహాల్లోనే వారికి మంజూరైన నగదును అందజేయాలని ఆదేశించారు.

వెంకన్నపాలెంలో ఆర్వో ప్లాంట్ మూత

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండలం వెంకన్న పాలెం గ్రామంలో గత సంవత్సరం రోజులుగా ప్రభుత్వ ఆర్వో ప్లాంట్ మూతపడింది గత ప్రభుత్వంలో నిర్వాహకులు సరిగా నిర్వహించకపోవడం వల్ల ఆరో ప్లాంట్ మూత పడిందని పలువురు ఆరోపణలు చేస్తు న్నారు. ప్రధానమంత్రి యోజన పథకం కింద ఏడు లక్షల వ్యయంతో పేదల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ మూతపడడంతో స్వఛమైన తాగునీటి కొరకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా బయట ప్రాంతాల నుండి 15 రూపాయలు వెచ్చించి క్యాన్ వాటర్ కొనాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు కానీ మండల అధికార యంత్రాంగం కానీ పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించి పేదల దాహార్తి తీర్చే ప్రభుత్వ వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాలునికి విద్యుత్ షాక్- తప్పిన ముప్పు

విశాలాంధ్ర -అనంతసాగరం : అనంతసాగరం మండలం సంజీవనగర్ గ్రామానికి చెందిన మనో అనే పిల్లవాడికి శుక్రవారం విద్యుత్ షాక్ తగిలి కుడిచేతి రెండు వేల్లు కాలిపోయాయి. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పిల్లవాడు ఇంటి బయట ఆడుకుంటుండగా ప్రక్కనే పడిఉన్న డిష్ వైర్ పట్టుకోగా విద్యుత్ షాక్ తగిలి కుడిచేతి చిటికెన వేలు పక్కవేలు పూర్తిగా కాలిపోయింది. ఆడుకుంటున్న పిల్లవాడు కనపడక పోవడంతో అమ్మమ్మ వెతకగా ఇంటి బయట విద్యుత్ ఘాతం తగిలి కేకలువేస్తూ పడి ఉండడంతో కర్రతో డిష్ వైర్ని పక్కకు లాగి స్పృహ కోల్పోతున్న పిల్లవాడిని హుటా హుటిన అనంతసాగరం పిహెచ్సి కి తరలించారు. వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రథమ చికిత్స చేసి ఆత్మకూర్ డిహెచ్కి రిఫర్ చేశారు. విద్యుత్ షాక్కు గురైన పిల్లవాడికి ప్రాణయపాయ స్థితి ఏమీ లేదని కుడిచేతి చిటికెనవేలు పూర్తిగా కాలిపోవడంతో దానిని తొలగించాలని వైద్యులు సూచించారు.

జన విజ్ఞాన వేదిక నాయకులు ఎన్జె వర్మకి నివాళి

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: కావలి జన విజ్ఞాన వేదిక నాయుడు ఎన్ జె వర్మ అకాల మరణానికి చింతిస్తూ కావలి జనతాపేట స్వగృహం నందు శుక్రవారం ప్రార్థివ దేహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి దామాఅంకయ్య నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ జె వర్మ కమ్యూనిస్టు పార్టీలో పని చేశారని కావలిలో అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని జన విజ్ఞానా వేదికలో మరణించే వరకు కొనసాగారని వర్మ కుటుంబానికి ప్రగాఢ సానభూతిని తెలియాజేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు తదితరులు వర్మకు ఘనంగా నివాళులర్పించారు

గ్రీన్ కోవూరులో భాగస్వాములు కండి :ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : చెట్లు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా చూడాలన్నారు కోవూరు ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మండల కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారన్నారు. సరిగ్గా 30 ఏళ్ళ క్రితం 1995 సెప్టెంబర్ 1న సిఎంగా ప్రమాణం చేసిన అనంతరం క్లీన్ అండ్ గ్రీన్ పథకం ద్వారా రాష్ట్రంలో పరిశుభ్రత, పచ్చదనంపై ప్రజలకు అవగాహన కల్పించి చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సమతుల్యత సాధించవచ్చని ఆచరణలో అమలుచేసిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. వనమహోత్సవ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్న సిఎం,డిప్యూటీ సిఎం,లను అభినందించారు. కర్నాటక రాష్ట్రంలో చెట్లు పెంచడం ద్వారా హరిత విప్లవానికి నాంది పలికిన పర్యావరణ ఉద్యమ కారిణి సాలుమరద తిమ్మక్క స్ఫూర్తితో ఇంటికో చెట్టు పెంచే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. చెట్లు నరకడాన్ని ప్రతి ఒక్కరు అడ్డుకోవాలన్నారు. వృక్ష సంపద అంతరించి పోతేపిల్చేందుకు స్వచ్ఛమైన గాలి కరువై భవిషత్తులో భూమిపై వున్న జీవులన్నీ అంతరించిపోయే పరిస్థితి ఎంతో దూరంలో లేదని హెచ్చరించారు. చెట్లు విచక్షణా రహితంగా నరికివేస్తున్న కారణంగా భూతాపం పెరిగి పోయి ఋతువులు గతి తప్పుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలన్నారు. పర్యావరణ లక్ష్య సాధనలో భాగంగా ఇంటికో చెట్టు నాటి గ్రీన్ కోవూరు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజా నీకాన్ని కోరారు. అనంతరం విద్యాశాఖాధికారితో కలిసి కోవూరులోని బాలికోన్నత పాఠశాల సందర్శించారు. బాలికల హాస్టల్, హైస్కూల్ పాంగణానికి ప్రహరిగోడ, మరుగుదొడ్ల నిర్మాణాన్ని వీలైనంతత్వరగా నిర్మించేలా ఎమ్మెల్యే చర్యలు తీసు కుంటానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖాధికారి శివరామ కృష్ణ, జెడ్ పి సిఇఒ కన్నమ నాయుడు, జిల్లా విద్యాశాఖా ధికారి నాగరాజు, కోవూరు ఎంపిడిఒ శ్రీహరి, తహసీల్దారు నిత్యానంద బాబా, జెడ్పిటిసి తుమ్మల పార్వతి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ, వేగూరు సర్పంచ్, అమరావతి, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజ గోపాల్ రెడ్డి,ఎంపిటిసిలు నాగరాజు,కొల్లా సుధాకర్ రెడ్డి, టిడిపిరాష్ట్ర కార్య దర్శి కృష్ణ చైతన్య, జిల్లా టిడిపి కార్యదర్శి చేజర్ల వెంకటే శ్వర్లురెడ్డి, మండల టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

రామ లింగేశ్వరస్వామి దేవస్థానంలో
ధ్వజస్తంభం, నూతన విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం, విశ్వనాద రావుపేట మేజర్ పంచాయతీ రామస్వామి పాలెంలోని శ్రీవిజ్ఞేశ్వర రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం నూతన విగ్రహాలు, ధ్వజ స్థంభ ప్రతిష్ట మహో త్సవం శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తల రవిచంద్ర ఆధ్వర్యంలో ఆగమోక్త వైఖానస శాస్త్రను సారం నూతనంగా జ్ఞాన ప్రసూ నాంబ, కుమారస్వామి, నవగ్రహాలు, జంట నాగులు, ధ్వజస్తంభప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ట, ధ్వజ స్తంభ ప్రతిష్ట, పూర్ణాహుతి, దర్శనం కుంభ దర్శనం విగ్రహాల అర్చన, హారతి అనంతరం భక్తులకు అన్న సంతర్పణ చేశారు. మధ్యాహ్నం జ్ఞానప్రసూనాంబ సమేత రామలింగేశ్వరస్వామి వారికి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పై కార్యక్రమంలో భక్తులువిశేషంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఫియోనా రిఫైన్డ్ అయిల్ను
మార్కెట్లో విడుదల చేసిన లావణ్య త్రిపాఠి

విశాలాంధ్ర - నెల్లూరు: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), ఫియోనా రిఫైన్డ్ సన్ వర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనాను సినీ నటి లావణ్యా త్రిపాఠి ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠీ మాట్లాడుతూ "ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ లాంచ్ లో భాగమైనందకు చాలా ఆనందంగా ఉందన్నారు. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడం. ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఇంట్లో ఫియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తున్నన్నారన్నారు. ఫియోనా రిఫైన్డ్ అయిలను ఆంధ్రప్రదేశ్ కు తీసుకురావడం పట్ల తన హర్షం వ్యక్తం చేస్తూ, మిస్టరీ వినయ్ శ్రీవాస్తవ- వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్,బిబిసి, మాట్లాడుతూ. "బంగి ఇండియాలో, "శిష్టత భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అత్యుత్తమ నాణ్యత ఉత్పత్తులను అందించాలనే మా నిబద్ధత దృఢంగా ఉందన్నారు. "ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలు సన్ వర్ అయిలేకు కిందు పెద్ద మార్కెట్లు అయినపడుని వినియోగదారుల డిమాండ్ లలో స్థిరమైన పెరుగుదలను చూస్తున్నాయన్నారు. ఈ రెండు ముఖ్యమైన మార్కెట్లలో ఫియోనాను విస్తరించాలనే మా నిర్ణయం వెనుక ఇది ప్రధాన కారణమన్నారు. ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ అయిల్ యొక్క ఏ కిష్టమైన ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ అందించడం మాకు చాలా సంతోషంగా ఉందనీ, పెరుగుతున్న ఈ మార్కెట్లో దీనికి నుంచి ఆదరణ లభిస్తుందని విశ్వసిస్తునీ వివరించారు.

మున్సిపల్ అద్దెషాపుల నిర్వహణపై
త్వరలో నూతన విధానం:మంత్రి నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని మున్సిపల్ అద్దె షాపులను ప్రస్తుత నిర్వాహకులే కొనసాగించుకునేలా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్ళి, అతి త్వరలో ఉత్తమ విధానాన్ని అమలుచేసేలా నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల రెవెన్యూ అధికారుల తనిఖీల్లో బినామీలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి మూసివేసిన షాపుల నిర్వాహకులతో మంత్రి మాట్లాడారు. తామంతా గత కొన్నేళ్లుగా మున్సిపల్ షాపులను నిర్వహించుకుంటూ క్రమంతప్పకుండా అద్దెలు చెల్లిస్తున్నామని, ఇప్పుడు షాపులను బహిరంగ వేలం ద్వారా కేటాయిస్తే తామంతా నష్టపోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ %ఽ% డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి నూతన విధానాలు రూపొందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. 15 రోజుల గడువు లోపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో వివరాలను సేకరించి నివేదికలను సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో రెవెన్యూ చట్టాలను కూలంకషంగా పరిశీలించి ఉత్తమమైన విధానాన్ని రూపొందించాలని సూచించారు. నూతన విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో అమలు చేసేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని షాపుల నిర్వాహకులను మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం మూసివేసిన షాపుల నిర్వాహకులకు వారి షాపులను సంబంధించి జప్తు చేసిన తాళాలను మంత్రి ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు అందజేశారు. అనంతరం నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో మంత్రి సమీక్షలు జరిపి వివిధ సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

విశాలాంధ్ర- మర్రిపాడు: మర్రిపాడు మండల పరిధిలోని పడమటి నాయుడు పల్లి అటవీ ప్రాంతం నుండి నీటి దాహార్తిని తీర్చుకునేందుకు ప్రవేశించిన చుక్కల దుప్పిని వీధి కుక్కలు వెంటాడి దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దాడిలో గాయపడ్డ చుక్కల దుప్పి కొద్దిసేపటికి మృతి చెందగా,గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.వన్యప్రాణులు తరచు మృత్యువాత పడుతున్న అటవీ శాఖ అధికారులు పట్టించుకోవట్లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.